క్లుప్తంగా

ఓటుహక్కును వినియోగించుకోవాలి



ఓటు ప్రాధాన్యతపై కళాజాత ప్రదర్శన

రామగుండం: అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని, నిరక్ష రాస్యులైన వారిని ఓటువేసేలా ప్రోత్సహించాలని నోడల్ ఆఫీసర్ గండ్ల స్వరూపరాణి కోరారు. ఈ మేరకు శనివారం అంతర్గాం మండల పరిధిలోని పొట్యాల, విసంపేట, మద్దిర్యాల గ్రామాల్లో ఓటుహక్కు, ఓటు ప్రాధాన్యత గురించి వివరిస్తూ కళాజాత బృందం ప్రదర్శన నిర్వహించారు. రాష్ట్ర సాంస్కృతిక బృందం ప్రతినిధులు ఈదునూరి పద్మ, జనగామ రాజనర్సు, కార్పొరేషన్ కమిషనర్ చిట్టి నాగేశ్వర్, పుష్పలత పాల్గొన్నారు.

ఓటరు అవగాహన సదస్సు



సదస్సులో మాట్లాడుతున్న అధికారులు

గోదావరిఖని: ఓటరు అవగాహన సదస్సును శనివారం ఆర్జీ–1 ఏరియాలోని జీడీకే–3వ గనిలో నిర్వహించారు. కళాజాత సిబ్బంది ఆటపాట ద్వారా ఓటు విలువను వివరించారు. ఆర్జీ–1 జీఎం చింతల శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ నాగేశ్వర్, స్వీప్ నోడల్ అధికారి స్వరూపారాణి పాల్గొన్నారు.

విశ్వరూప మహాసభ పోస్టర్ విడుదల



పోస్టర్ విడుదల చేస్తున్న నాయకులు

గోదావరిఖనిటౌన్: హైదరాబాద్‌లో ఈ నెల 11న జరిగే మాదిగల విశ్వరూప మహాసభకు సంబంధించిన కరపత్రాలను పట్టణ ప్రధాన చౌరస్తాలో ఎమ్మార్పీఎస్ నాయకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్‌చార్జి మంద రవికుమార్ మాట్లాడారు. మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో జరగనున్న ఈ మహాసభకు దేశ ప్రధాని పాల్గొననున్నారని ఎస్సీ వర్గీకరణ జరగడానికి ఇదే సువర్ణ అవకాశమన్నారు. కావున దళితులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి మాదిగల శక్తిని నిరూపించి ఈ మహాసభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. జిల్లా కన్వీనర్ బచ్చలి రజనీకాంత్, నాయకులు కాజీపేట రాజయ్య, బాపు, కన్నూరు ఓదెమ్మ, కాంపెల్లి శ్రీనివాస్, ఈదునూరి కొమురయ్య, గద్దల అనిల్‌కుమార్, జూల చంద్రశేఖర్, సీపీఐ చంద్రశేఖర్, రాంబాబు పాల్గొన్నారు.

గర్రెపల్లిని మండలంగా ప్రకటించే పార్టీకే మద్దతు

సుల్తానాబాద్‌రూరల్: సుల్తానాబాద్ మండలంలోని గర్రెపల్లి గ్రామాన్ని ప్రత్యేక మండలంగా ప్రకటించే పార్టీకే మద్దతు ఇస్తామని తెలంగాణ విద్యార్థిసేన వ్యవస్థాపక అధ్యక్షుడు పడాల రవీందర్‌గౌడ్ అన్నారు. గ్రామంలోని హెల్పింగ్ హ్యాండ్స్ కార్యాలయంలో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే మండలంగా గర్రెపల్లి ప్రకటించాల్సి ఉన్నా ఆలస్యమైందని, ఇప్పుడు ప్రకటించే పార్టీకే యువత మద్దతు ఉంటుందని తెలిపారు. సమావేశంలో పూర్ణచందర్, శ్రీనివాస్, మహేశ్, సత్యనారాయణ, తిరుపతి, సంపత్, కృష్ణ పాల్గొన్నారు.

చెత్తకుప్పలో జాతీయ జెండా



ముత్తారం: మండలంలోని ఓడేడ్ గ్రామ పంచాయతీ సమీపంలోని ఓ చెత్త కుప్పలో జాతీయజెండాను గుర్తు తెలియని వ్యక్తులు పడేసిన దృశ్యం సోషల్ మీడియలో చక్కర్లు కొడుతోంది. దీనిపై గ్రామ పంచాయతీ అధికారులు పట్టించుకోక పోవడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

7న నూతన కమిటీ బాధ్యతలు

గోదావరిఖని: రామగుండం కార్పొరేషన్ ఏరియా పద్మశాలీ సేవా సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం 7వ తేదీన స్థానిక కళ్యాణనగర్ సుమంగళి ఫంక్షన్ హాల్లో నిర్వహిస్తున్నట్లు సంఘం కన్వీనర్ సిరిమల్ల జయరాములు, సంఘం ప్రథమ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి సిరిపురం మాణిక్యం తెలిపారు. మార్కండేయకాలనీలో శనివారం సంఘ సమావేశం నిర్వహించారు.

హైస్కూల్లో ఇన్ని సమస్యలా!

- అసంపూర్తిగా టాయిలెట్స్ నిర్మాణం
- శిథిలావస్థలో గదులు
- పలు టీచర్ పోస్టులు ఖాళీ
- ఇదీ రామగుండం పాఠశాల పరిస్థితి



అసంపూర్తిగా టాయిలెట్స్ నిర్మాణం



కూలిన ప్రహరీ, పెరిగిన పిచ్చిమొక్కలు

రామగుండం: విద్యార్థుల కనీస అవసరాలు తీర్చడంలో విద్యాశాఖ అధికారులు విఫలమయ్యారు. రామగుండం హైస్కూల్‌లో 380 మంది విద్యార్థుల్లో 220 మంది బాలికలున్నారు. స్కూల్ ప్రాంగణంలో నూతనంగా నిర్మిస్తున్న టాయిలెట్స్ కొంతకాలంగా నిర్మాణ దశలో ఉన్నాయి. ఇప్పటికే ఉన్నవి పూర్తిగా శిథిలావస్థకు చేరి నీటి సౌకర్యం లేకుండా పోయింది. సమీపంలోని కాలనీలు, గ్రామాల నుంచి వచ్చే విద్యార్థినులు ఇబ్బంది పడుతున్నారు. అదేవిధంగా పాఠశాలకు ప్రహరీ కూలిపోవడంతో గేదెలు, పందులు తరగతి గదుల ప్రాంగణంలో సంచరిస్తున్నాయి. దీంతో పరిసరాలు అపరిశుభ్రంగా మారుతున్నాయి. అదేవిధంగా తరగతి గదులచుట్టూ పూర్తిగా పిచ్చి మొక్కలతో నిండిపోయింది. స్వచ్ఛమైన తాగునీరు మాత్రం అందుబాటులో లేదు.

పాఠశాలలోని సమస్యలు..

- ✦ హైస్కూల్‌లో మొత్తం తరగతి గదులు 17 ఉండాల్సి ఉండగా 15 మాత్రమే ఉన్నాయి. సైన్స్ ల్యాబ్, లైబ్రరీకి ప్రత్యేక గదులు నిర్మించాలి.
- ✦ విద్యార్థుల సంఖ్య 380, ఉపాధ్యాయుల సంఖ్య 21 ఉండగా వీరందరికీ సరిపడా పబ్లిక్ టాయిలెట్స్, నీటి సరఫరా అందుబాటులో లేదు. తెలుగు, హిందీ, ఫిజికల్ డైరెక్టర్, సోషల్, బయోసైన్స్ సబ్జెక్టులకు ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలి.
- ✦ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య అధికంగా ఉండడంతో స్వీపర్, అటెండర్ పోస్టులు కల్పించి భర్తీ చేయాలి.
- ✦ పాఠశాల క్రీడా మైదానం లెవల్ చేయించి పిచ్చిమొక్కలను తొలగించాలి.
- ✦ ప్రాంగణంలో ఉన్న శిథిలావస్థకు చేరిన గదులను కూల్చివేయాలి.

టాయిలెట్స్ నిర్మించాలి



పాఠశాలకు బయలుదేరే ముందు కాలకృత్యాలు తీర్చుకొని వస్తాం. మళ్లీ ఇంటికి చేరే వరకు సాయంత్రం 5 అవుతుంది. అప్పటివరకు టాయిలెట్స్‌కు వెళ్లలేని పరిస్థితి. మహిళా ఉపాధ్యాయుల పరిస్థితి కూడా ఇంతే. త్వరగా టాయిలెట్స్ నిర్మాణం పూర్తి చేయాలి.
– తమ్మనవేణి రంకిత, పదో తరగతి, పెద్దంపేట

అధికారులకు విన్నవించాం



వాష్‌రూమ్స్ వినియోగంలోకి తీసుకురావాలని ఉన్నతాధికారులకు విన్నవించాం. పోలింగ్ కేంద్రం కావడంతో సుమారు 20 మంది ఎన్నికల సిబ్బంది రెండురోజులు విధులు నిర్వహిస్తారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని ఉన్నతాధికారులు ప్రహరీ, వాష్‌రూమ్స్, తాగునీరు కనీస సౌకర్యాలు కల్పించాలి. – శారద, హెచ్‌ఎం, రామగుండం హైస్కూల్

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



కేంద్రాన్ని ప్రారంభిస్తున్న డీపీవో రవి



కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఏపీఎం శైలజశాంతి

రామగిరి: మండలంలోని కల్వచర్ల, లొంకకేసారం, రత్నాపూర్, నాగెపల్లి, బేగంపేట గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో శనివారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను డీపీవో రవి, ఏపీవో స్వరూపరాణి ప్రారంభించారు. రైతులందరూ ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో సీసీలు శంకర్, లక్ష్మి, అయా గ్రామాల సీఏలు జాపతి కనకలక్ష్మి, కల్వల సునీత పాల్గొన్నారు.

మద్దతు ధర పొందాలి

కమాన్‌పూర్: రైతులు వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని ఐకేపీ ఏపీఎం శైలజశాంతి కోరారు. మండలంలోని కమాన్‌పూర్, పేరపల్లి, ముల్కలపల్లిలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను శనివారం ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలో సీసీలు శ్రీనివాస్, ఎల్లమ్మ, మల్లేశ్వరి, సత్య, సుమ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో పలువురి చేరిక



పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే దాసరి



కండువా కప్పుతున్న ఎమ్మెల్యే చందర్

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం పలువురు నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరారు. ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.

గోదావరిఖని: శ్రీధర్మశాస్త్ర నిత్యాన్నదాన వేదిక వ్యవస్థాపకుడు కొటం బాబు శనివారం బీఆర్ఎస్‌లో చేరారు. రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

రామగిరి: మండలంలోని కల్వచర్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు కలగూర బాపు శనివారం బీఆర్‌ఎస్‌లో చేరారు. కాగా బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు కొలిపాక సత్తయ్య కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

జూలపల్లి: మండల కేంద్రానికి చెందిన బీజేపీ, కాంగ్రెస్‌కు చెందిన నాయకులు ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. కాంగ్రెస్‌కు చెందిన వార్డు సభ్యుడు మల్లెత్తుల నర్సయ్య, బీజేపీ నుంచి ఖమ్మం సతీశ్, కొట్టె నరేశ్, రమేశ్, కాంగ్రెస్ నుంచి అసద్, రామకృష్ణ, సాయిలు, వొల్లాజీ మహేశ్, ఆటో యూనియన్ అధ్యక్షుడు నగునూరి సతీశ్ పార్టీలో చేరారు.

కాంగ్రెస్‌లో చేరికలు



పార్టీలోకి ఆహ్వానిస్తున్న శ్రీధర్‌బాబు


గోదావరిఖనిటౌన్: కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్ కొప్పుల శంకర్ ఆధ్వర్యంలో శనివారం పలువురు స్థానిక న్యాయవాదులు కాంగ్రెస్‌లో చేరారు. కాంగ్రెస్ రామగుండం అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.

ముత్తారం: మండలంలోని మచ్చుపేటకు చెందిన మాజీ ఎంపీపీ గొర్ల రాజయ్య శనివారం మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. అలాగే మండలంలోని అడవిశ్రీరాంపూర్‌కు చెందిన తాళ్లపల్లి రమేశ్, బండి రాజు, దేశిని హరీశ్ పార్టీలో చేరారు. పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం, మాజీ జెడ్పీటీసీ నాగినేని జగన్‌మోహన్‌రావు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, కాంగ్రెస్ ఎస్సీసెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మద్దెల రాజయ్య, మాజీ సర్పంచ్ గోవిందుల పద్మ ఆనంద్ ఉన్నారు.

ఎలిగేడు: సుల్తానాబాద్ మండలం కొదురుపాక గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకులు, పెద్దపల్లి మండలం నిట్టూరు గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకులు, హన్మంతునిపేటకు చెందిన బీఆర్‌ఎస్, బీజేపీ నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. శనివారం ఎలిగేడు మండలం శివపల్లిలో కాంగ్రెస్ అభ్యర్థి విజయరమణారావు స్వగృహంలో పార్టీలో చేరారు.

యైటింక్లయిన్‌కాలనీ: రామగిరి మండలం ముస్త్యాల సర్పంచ్ లావణ్య నాగరాజు దంపతులు శనివారం కాంగ్రెస్‌లో చేరారు. కొంతకాలంగా బీజేపీలో కొనసాగిన సర్పంచ్ దంపతులు మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు సమక్షంలో తన అనుచరులతో కలిసి కాంగ్రెస్‌లో చేరారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్



యైటింక్లయిన్ కాలనీ: రామగిరి మండలం వెంకట్రావుపల్లి కేకేనగర్ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలల విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేశారు. బెస్ట్ రన్నర్స్ ఆర్గనైజేషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శనివారం దాదాపు రూ.లక్ష విలువగల కంప్యూటర్ అండ్ ప్రింటర్, స్కూల్ బ్యాగ్స్‌తో పాటు నోట్‌బుక్స్ అందజేశారు.

గుర్తింపు కార్డు ఉన్నవారే కల్లుగీతకు అర్హులు

ఫెర్టిలైజర్‌సిటీ: పాలకుర్తి మండలం ఎల్కలపల్లిలో కల్లుగీత గుర్తింపు కార్డు ఉన్న కల్లుగీత కార్మికులు మాత్రమే అర్హులని, గుర్తింపు కార్డు ఉన్న గీత కార్మికులకు గ్రామంలోని తాటి, ఈత చెట్లను సమపాలుగా పంచాలని వడ్లకొండ రవీందర్ డిమాండ్ చేశారు. శనివారం గ్రామంలోని గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలిపాడు. గ్రామంలో కల్లుగీత కార్మికుల అధ్యక్ష, ఉపాధ్యక్ష పదవికి ఎన్నిక నిర్వహించాలని డిమాండ్ చేశారు.

కాంగ్రెస్ పాలనతోనే పేదలకు మేలు

పెద్దపల్లిరూరల్: కాంగ్రెస్ పాలనలోనే అన్నివర్గాల ప్రజలకు మేలు కలుగుతుందని మాజీ ఎమ్మెల్యే విజయరమణారావు అన్నారు. పెద్దపల్లిలో శనివారం సింగిల్‌విండో వైస్‌చైర్మన్ ఆంజనేయరావు, నాయకులు కుమారస్వామి, లింగారావు, తిరుపతిరావు, వీరస్వామి, తీగల నరేశ్, గౌతం, ప్రభాకర్‌తో పాటు పలువురు కాంగ్రెస్‌లో చేరారు.

కాలుష్యరహిత నగరంగా మారుస్తా



పార్టీలోకి ఆహ్వానిస్తున్న సోమారపు

యైటింక్లయిన్‌కాలనీ: రాబోయే ఎన్నికల్లో తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే రామగుండం పారిశ్రామిక ప్రాంతాన్ని కాలుష్య రహితంగా మారుస్తానని మజీ ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ అన్నారు. రామగుండం కార్పొరేషన్ 19వ డివిజన్ న్యూమారేడుపాక గ్రామంలో శనివారం ప్రచారం నిర్వహించారు. కొంత మంది రూ.కోట్లు ఖర్చు చేసి మళ్లీ ఓట్ల కోసం వస్తున్నారని అటువంటి వారితో జాగ్రత్తగా ఉండాలన్నారు. బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు కొమ్ము గట్టయ్య తన అనుచరులతో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో సోమారపు అరుణ్ లావణ్య, మాజీ మేయర్ రాజమణి, కుసుమ, మాజీ కార్పొరేటర్, రవి నాయక్, సురేశ్, లక్ష్మినారాయణ, రమణరెడ్డి, అనిల్, సురేశ్, వెంకటేశ్, కుమార్, శ్రవణ్, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

బీఎస్పీ ప్రచారం



ప్రచారం చేస్తున్న నాయకులు

జూలపల్లి: బహుజనులకు రాజకీయ ప్రాధాన్యం రావాలంటే బీఎస్పీ ఏనుగు గుర్తుకు ఓటు వేయాలని పార్టీ మండల అధ్యక్షుడు సీపెల్లి కొమురయ్య కోరారు. శనివారం మండల కేంద్రంలో పార్టీ మహిళా నాయకులతో కలిసి పార్టీ నియోజకవర్గ అభ్యర్థి దాసరి ఉషకు మద్దతుగా గడపగడపకూ ప్రచారం చేశారు. నాయకులు మల్లేశం, మహేశ్, రాజేశం, రాజిరెడ్డి పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ

ఓదెల: పొత్కపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని గుంపుల చెక్‌పోస్టు వద్ద ఎస్సై నూతి శ్రీధర్ ఆధ్వర్యంలో శనివారం వాహనాలను తనిఖీ చేశారు. జమ్మికుంట నుంచి గుంపుల మీదుగా కాల్వశ్రీరాంపూర్, సుల్తానాబాద్ వైపునకు వెళ్లే వాహనాలను తనిఖీ చేశారు.

కులవృత్తులకు కేంద్రం ప్రోత్సాహం



మాట్లాడుతున్న హ్యాండ్‌క్రాఫ్ట్ అధికారి

గోదావరిఖనిటౌన్: కులవృత్తులకు కేంద్రం ప్రోత్సాహం అందిస్తోందని, సబ్సిడీ రుణాలు సద్వినియోగం చేసుకోవాలని హ్యాండ్‌క్రాఫ్ట్ అధికారులు వెంకటేశ్వర్లు, బీహార్‌కు చెందిన మనీష్‌కుమార్ సూచించారు. స్థానిక మేదరిబస్తీలోని మేదరి సంఘం కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. మేదరి కులసభ్యులు ప్రతి ఒక్కరికీ కేంద్ర ప్రభుత్వం ఉచితంగా ఐడీకార్డులు అందిస్తుందన్నారు. ఆర్థికంగా ఎదిగేందుకు సబ్సిడీ రుణాలు ఇస్తుందని పేర్కొన్నారు. సంఘం జిల్లా అధ్యక్షుడు రెడ్డి భాస్కర్, పట్టణ అధ్యక్షుడు సువ్వ లక్ష్మీనర్సయ్య, మధునయ్య, రెడ్డి శ్యామ్, బొల్లం మధుబాబు పాల్గొన్నారు.

'కాంగ్రెస్‌ను నమ్మి ఆగం కావొద్దు'



మాట్లాడుతున్న మనోహర్‌రెడ్డి

జంగ్ తెలంగాణ

సుల్తానాబాద్‌రూరల్: కాంగ్రెస్‌ను నమ్మి ఆగం కావొద్దని ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. సుల్తానాబాద్ మండలంలోని నీరుకుల్లలో శనివారం రాత్రి ఆయన ప్రచారం నిర్వహించారు. ఇంటింటా తిరుగుతూ బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. సీఎం కేసీఆర్ అన్నివర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించారన్నారు. ఎంపీపీ బాలాజీరావు, సర్పంచ్ విజేందర్, రైతుబంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ పాల రామారావు, పార్టీ మండల అధ్యక్షుడు ప్రేమ్‌చందర్, మండల కోఆర్డినేటర్ రాజమల్లయ్య పాల్గొన్నారు.

పార్టీలో చేరిక

సుల్తానాబాద్: చెప్పుడు మాటలకు కార్యకర్తలు నాయకులు ఆగం కావొద్దని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి సూచించారు. పట్టణంలోని పూసాలకు చెందిన ముదిరాజ్ సంఘం వైస్ ప్రెసిడెంట్ చొప్పరి శ్రీనివాస్ డైరెక్టర్లు కంకణాల శ్రీనివాస్, భూతగడ్డ కనకయ్య శనివారం ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ గుర్రాల మల్లేశం, కంకణాల సతీశ్, పోచవేన రవి, లక్ష్మీనారాయణ, బీఆర్‌ఎస్ ప్రజా ప్రతినిధులు తదితరులు ఉన్నారు.

'బీసీలమంతా ఏకమవుదాం'



మాట్లాడుతున్న దాసరి ఉష, ఈర్ల కొమురయ్య

పెద్దపల్లిరూరల్: బడుగు, బలహీనవర్గాల సంక్షేమం కోసం ఈ ఎన్నికల్లో బీసీలమంతా ఏకమైతే రాజ్యాధికారం దక్కుతుందని బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి దాసరి ఉష అన్నారు. పెద్దపల్లిలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ఇటీవల బీఎస్పీలో చేరిన నాయకులు ఈర్ల కొమురయ్య, జెడ్పీటీసీ బండారి రామ్మూర్తి, కౌన్సిలర్లు పోతని పురుషోత్తం, బొంకూరి భాగ్యలక్ష్మి, రాజం మహంతకృష్ణ, కార్తీక్‌ను సత్కరించారు.

నేడు బహిరంగ సభ

పెద్దపల్లి ప్రభుత్వ జూనియర్ కాలేజీ మైదానంలో ఆదివారం బీఎస్పీ ఆధ్వర్యంలో బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు దాసరి ఉష తెలిపారు. పార్టీ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ హాజరయ్యే ఈ సభను విజయవంతం చేయాలని కోరారు. నాయకులు వెంకటేశ్, బాబు, దుర్గయ్య, గోపాల్, అనిల్, ఎండీ రియాజ్, రామిండ్ల శారద ఉన్నారు.

బీఆర్‌ఎస్‌తోనే గ్రామాల్లో సకల సౌకర్యాలు



జూలపల్లి: మాట్లాడుతున్న రఘువీర్‌సింగ్



ఎలిగేడులో ప్రచారం చేస్తున్న నాయకులు

జూలపల్లి: బీఆర్‌ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాతే పల్లెలు సకల సౌకర్యాలతో అభివృద్ధి సాధించాయని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్ అన్నారు. మండలంలోని కీచులాటపల్లె, బాలరాజుపల్లెలో ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డికి మద్దతుగా శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

ఇంటింటా ప్రచారం

ధర్మారం: మండలంలోని బొమ్మారెడ్డిపల్లిలో శనివారం బీఆర్‌ఎస్ నాయకుడు సుంచు మల్లేశం ఆధ్వర్యంలో నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. బీఆర్‌ఎస్ ధర్మపురి అభ్యర్థి మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు ఓటు వేయాలని కోరారు. పార్టీ మేనిఫెస్టోను వివరించారు.

ఎలిగేడు: మండలంలోని నారాయణపల్లిలో శనివారం గడపగడపకూ బీఆర్‌ఎస్ నాయకులు ప్రచారం చేశారు. సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు మాడ కొండాల్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం, సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి, సంక్షేమం గురించి ఇంటింటా వివరించారు.

ఎలిగేడు: మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటా ప్రచారం చేశారు. గ్రామంలో మహిళలతో ర్యాలీ నిర్వహించారు.

యైటింక్లయిన్‌కాలనీ: యైటింక్లయిన్‌కాలనీ 18వ డివిజన్ ఏరియాలో శనివారం డివిజన్ కార్పొరేటర్ బాదె అంజలీదేవి ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు.

రామగిరి: ప్రజలకు అందుబాటులో ఉండే పుట్ట మధును మంథని ఎమ్మెల్యేగా గెలిపించాలని బీఆర్ఎస్ నాయకులు ఓటర్లను కోరారు. శనివారం మండలంలోని కల్వచర్ల, ఆదివారంపేట, నవాబ్‌పేట గ్రామాల్లో బీఆర్‌ఎస్ మేనిఫెస్టోలో ప్రకటించిన పథకాలను వివరించారు.

కాంగ్రెస్ కార్యకర్తలంతా ఐకమత్యంగా ఉండాలి



మాట్లాడుతున్న చేతి ధర్మయ్య



టిఫిన్ వడ్డిస్తూ ఓటు అడుగుతున్న పావని

కాల్వశ్రీరాంపూర్: కాంగ్రెస్ కార్యకర్తలంతా ఐకమత్యంతో పనిచేయాలని ఆప్కాబ్ మాజీ చైర్మన్ చేతి ధర్మయ్య అన్నారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీ పథకాలపై కార్యకర్తలంతా విస్తృత ప్రచారం చేసి చేతి గుర్తుకు ఓటేయించాలని కోరారు.

బీసీలకు ప్రాధాన్యత కోసం..

బీసీలకు చట్టసభల్లో, మంత్రివర్గంలో, ఎమ్మెల్సీ, స్థానిక సంస్థల పదవుల్లో, నామినేటెడ్ పదవుల్లో ప్రాతినిత్యం ఇవ్వాలని పార్టీ నాయకులతో పోరాటం చేస్తానని ఆయన పేర్కొన్నారు.

యైటింక్లయిన్‌కాలనీ: యైటింక్లయిన్‌కాలనీ 18వ డివిజన్ అల్లూరులో డివిజన్ అధ్యక్షుడు రాజు ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు ప్రచారం చేశారు.

గర్రెపల్లిలో ప్రచారం

సుల్తానాబాద్‌రూరల్: మండలంలోని గర్రెపల్లిలో శనివారం కాంగ్రెస్ నాయకులు ఇంటింటా ప్రచారం చేశారు. పెద్దపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే విజయరమణారావును గెలిపించాలని కోరుతూ ఆయన సతీమణి పావని ప్రచారం చేశారు. కాంగ్రెస్‌ను గెలిపించాలని అభ్యర్థించారు.

రామగిరి: మంథని ఎమ్మెల్యేగా దుద్దిళ్ల శ్రీధర్‌బాబును గెలిపించాలని కాంగ్రెస్ నాయకులు కోరారు.

జ్యోతినగర్: ఎన్టీపీసీ రామగుండం కార్పొరేషన్ ఐదో డివిజన్‌లోని మల్కాపూర్, రామయ్యపల్లె, నర్రాశాలపల్లెలో శనివారం కాంగ్రెస్ నాయకులు ఇంటింటా ప్రచారం చేశారు.

గుండెల నిండా విజ్జన్న



కాల్వశ్రీరాంపూర్: మండలంలోని ఇదులాపూర్‌కు చెందిన కంది రాము అనే ఆటో డ్రైవర్ కాంగ్రెస్ పెద్దపల్లి అసెంబ్లీ అభ్యర్థి విజయరమణారావుపై తనకున్న అభిమానాన్ని చాటుకున్నాడు. విజ్జన్న చిత్రాన్ని శనివారం తన గుండెలపై వేయించుకున్నారు. విజ్జన్న గెలుపు కోసం కృషి చేస్తానని రాము పేర్కొన్నాడు.